అవకతవకలను నివారించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప, ప్రొద్దుటూరులలోని ఐసిడిఎస్‌లో అర్హులైన వారికి అదే సెంటర్‌లో సీనియార్టీ ఉన్నవారికి ప్రపమోషన్ ఇవ్వడంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, విచారణ చేసి ఐసిడిఎస్ జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మనోహర్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా ఐసిడిఎస్‌లో సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. అదే సెంటర్‌లో ఇవ్వాల్సి ఉండగా పక్క సెంటర్లలో ప్రమోషన్ ఇవ్వడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యంగా సీనియార్టీ కాకుండా ఇంటర్వ్యూ పేరుతో ప్రమోషన్లు ఇవ్వడాన్ని సరి కాదని పేర్కొన్నారు. రాష్ట్రంలోకానీ, జిల్లాలో కానీ ఎక్కడా ఇంటర్వ్యూ పెట్టి ఇవ్వలేదని తెలిపారు. వీటిపైన విచారణ చేసి అర్హులకు సీనియారీటి ఆధారంగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు.

మిన్నంటిన ఆర్తనాదాలు

కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు శ్రీను, పోలమ్మ, రమణ

- గుండెలవిసేలా రోదిస్తున్న గిరిజనులు
- అప్ప చెల్లించేందుకు కూలీ పనికి వచ్చి మృత్యుఒడిలోకి!
- రెడ్డిపల్లి లారీ బోల్తా ఘటనలో బాధితుల వేదన
- కడప, రాజంపేట సర్వజనాస్పత్రుల్లో బాధితుల నరకయాతన
- ఎస్‌పి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితి పరిశీలన
- కడపలో నలుగురి పరిస్థితి సీరియస్..ఒకరిని తిరుపతికి తరలింపు
- క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి, కలెక్టర్
- ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి

రాజంపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి బి.సి. జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/రాజంపేట అర్బన్/పుల్లంపేట/రైల్వేకోడూరు

పొట్టకూటి కోసం వలస కూలీలుగా రాత్రనక, పగలనక తేడా లేకుండా పనిచేసే శ్రమజీవులు, గిరిపుత్రులను రోడ్డు ప్రమాదం బలి తీసుకుంది. ఆదివారం రాత్రి అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాద మృతులు తొమ్మిది మందికి పంచనామా నిమిత్తం రాజంపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా శ్రీకాళహస్తి, శెట్టిగుంట, వెంకటగిరి ప్రాంతాల నుండి వారి బంధువులు, కుటుంబ సభ్యులు సోమవారం ఆస్పత్రి వద్దకు చేరుకుని బోరున విలపించారు. మృతి చెందిన వారందరూ గిరిజనులే. డ్వాక్రా, పెళ్లి, ఇతర అప్పు చెల్లింపుల కోసం కూలికి వచ్చి మృత్యుఒడిలోకి చేరడం హృదయాన్ని మెలిపెడుతోంది. మూడ్రోజులుగా రాజంపేట మండలం ఇసుకపల్లిలోని మామిడితోటలో మామిడికాయల కోత పనులకు వచ్చి వెళ్తుండగా మూడవ రోజు లారీ బోల్తా పడిన ఘటనలో రెండు కుటుంబాలకు చెందిన 22 మంది ప్రమాదం బారిన సంగతి తెలిసిందే. వీరిలో ఒకే కుటుం బానికి చెందిన వ్యక్తులు 17 మంది ఉండడం విస్మయాన్ని కలిగిస్తోంది. లారీ బోల్తా ఘటనలో అక్కడిక్కడే తొమ్మిది మంది దుర్మరణం పాలు కాగా, మిగిలిన 13 మంది గాయాల బారినపడి కడప, రాజంపేట ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో రమణయ్య, శ్రీను, పోలమ్మ, వెంకటేశ్వర్లు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో అర్ధరాత్రి కడప సర్వజనాస్పత్రికి తరలించారు. జిజిహెచ్ వైద్యులు ఎస్ఐసియు, క్యాజువాలిటీ, ఆర్థో విభాగాల్లో ప్రాథమిక చికిత్స అనంతరం వెంకటేశ్వర్లు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో రెఫర్ చేయడంతో తిరుపతికి తరలించారు. మిగిలిన ముగ్గురి పరిస్థితి పక్కటెముకలు, తుంటెముకలు విరిగిన నేపథ్యంలో అటువంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో లేకపోవడంతో వైద్యులు కర్నూలు, తిరుపతి ఆస్పత్రులకు సిఫారసు చేయాలనే ఆలోచనలో ఉండడం గమనార్హం.

మృతులందరూ గిరిజనులే..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయాలపాయాలైన అందరూ యానాది సామాజిక వర్గానికి చెందిన వారే. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి, వెంకటగిరి, రైల్వేకోడూరు నియోజకవర్గంలోని శెట్టిగుంట ప్రాంతాలకు చెందిన వీరు జీవనోపాధి నిమిత్తం వలస కూలీలుగా ఎక్కడ పని దొరికితే అక్కడికి వెళ్లేవారు. ఈ నేపథ్యంలో రాజంపేట మండలం ఇసుకపల్లికు చెందిన యానాదిరెడ్డి తన మామిడికాయలను రైల్వేకోడూరుకు తరలించే క్రమంలో రెడ్డిపల్లి వద్ద ఆదివారం ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

మృతుల వివరాలు...

లారీ బోల్తా పడిన ఘటనలో మృతి చెందిన వారిలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం కల్వకుంట గ్రామానికి చెందిన చిట్టెమ్మ (25), గజ్జల శ్రీను(33), రాధమ్మ(39), గుజ్జల రమణ(38), వెంకటగిరి మండలం ఓలివేడుకు చెందిన చీకోలు ముని చంద్ర (38), రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన శెట్టిగుంట గ్రామానికి చెందిన సుబ్బమ్మ (37), గజ్జుల దుర్గయ్య (32), వెంకటసుబ్బమ్మ (37) మృతి చెందారు.

క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి, కలెక్టర్

అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి రాజంపేట ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల రాయుడు, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, రైల్వేకోడూరు జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ బాధిత కుటుంబాలను పరామర్శించారు.

చంద్రబాబు, లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మృతులకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలి : సిపిఎం

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.హెచ్.చంద్రశేఖర్, రవికుమార్ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతులకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇచ్చి ఆదుకోవాలన్నారు. వలస కూలీల నివారణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు పరిహారం ప్రకటించకపోవడం శోచనీయమని విమర్శించారు. చెరువు కట్ట పైన ప్రొటెక్షన్ వాల్

బాధితురాలితో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి

లేకపోవడం, రోడ్లకు గుంతలు ఉండటం వలనే అదుపుతప్పి కూలీలు మృతి చెందారన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి జనార్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, ప్రమాదానికి కారణాలు తెలుసుకుంటానని తెలిపారు.

పట్టని కూటమి సర్కారు : మాజీ ఎమ్మెల్యే

మామిడికాయల లారీబోల్తా పడిన ఘటనలో గాయాలపాలైన వారిని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లారీబోల్తా ఘటన చోటుచేసుకుని 24 గంటలు అవుతున్న ప్పటికీ మృతుల కుటుంబాలకు, గాయపడిన కుటుంబాలకు పరిహారం ప్రకటించా లనే కనీస స్పృహ కూడా కూటమి సర్కారు లేదని విమర్శించారు.

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి

యానాదుల సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పులి శివశంకర్, ప్రధాన కార్యదర్శి మీసం అంకయ్య, ఉపాధ్యక్షులు వెలుగు సుధాకర్ తదితరులు ఆసుపత్రి వద్దకు చేరుకొని బాధితులను పరామర్శించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతులకు రూ. 10 లక్షలు, క్షతగాత్రులకు రూ.5 లక్షలు పరిహారం ప్రకటించాలని కోరారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి

అన్నమయ్య జిల్లా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు సోమవారం ఎఎస్‌పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే పోలీసు బృందంతో కలిసి రెడ్డిపల్లి చెరువు కట్ట వద్దకు చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అధిక లోడుతో ప్రయాణం చేయకూడదని, టాప్‌పై ప్రయాణం సురక్షితం కాదని, డేంజర్ జోన్ ప్రదేశాలలో సూచిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎస్‌పి పోలీసులకు సూచించారు.

పెళ్లి, డ్వాక్రా చెల్లింపుల కోసమే...

మామిడికాయల లారీ బోల్తా పడిన ఘటనలో తుంటెముక విరిగిన ఘటనలో గజ్జెల పోలమ్మను పలకరించగా ఇటీవలే కూతురికి పెళ్లి చేశానని, రూ.లక్ష పెళ్లి అప్పు, ప్రతి నెలా డ్వాక్రా రూ.10 వేలు చెల్లింపుల కోసం కుటుంబ మంతా కలిసి మామిడి కాయలకు వచ్చాం. రాత్రి తొమ్మిది గంటల సమయంలో లారీ బయల్దేరాము. లారీ డ్రైవర్ అడ్డదిడ్డంగా పోవడం వల్లే తమకీ పరిస్థితి తలెత్తింది.

- గజ్జెల పోలమ్మకు, వెంకటగిరి. తిరుపతి జిల్లా.

సిఆర్‌పి అప్పు చెల్లింపుల కోసమే

డ్వాక్రా, ఓ ఫైనాన్స్ సంస్థ దగ్గర తీసుకున్న అప్పు చెల్లింపుల కోసం శ్రీకాలహస్తి నుంచి మామిడి కాయల కోతల పనులకు వచ్చా. రైల్వేకోడూరు పట్టణ శివారులోని శెట్టిగుంట కాలనీలోని అత్తగారు పనులు ఉన్నాయని పిలవడంతో భార్యా, కుమారునితో కలిసి పనులకు వచ్చాను. భార్య, కుమారుని పరిస్థితి సైతం ఎలా ఉందో తెలియడం లేదు.

- పాకాయల రమణయ్య, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా.

సీజన్ కావడంతో కూలీ పనులకు వచ్చాం

కూలి పనుల సీజన్ కావడంతో పనులకు వచ్చాం. రోజుకు రూ.500 కూలి కావడంతో తన కుటుంబానికి చెందిన పెద్ద కుమారుడు మినహా మిగిలిన ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, వారి పిల్లలతో కలిసి పనులకు వచ్చాం. ఇసుకపల్లిలో రాత్రి తొమ్మిది గంటల సమయంలో శెట్టింగుంటకు తిరుగు ప్రయాణమయ్యాం. లారీ డ్రైవర్ వేగంగా నడుపుతుండడంతో పలుమార్లు చెప్పినప్పటికీ, ముందువెళ్లే వాహనాలను క్రాస్ చేసుకుంటూ వేగంగా నడపడంతో అదుపు తప్పి పడిపోయాం.

- గజ్జెల శ్రీనివాసులు, శెట్టిగుంట కాలనీ, రైల్వేకోడూరు.

గురజాలలో సాగులో ఉన్న చీనీ తోట

ప్రీమియం చెల్లింపులో సందిగ్ధం

- నేడు అరటి, చీనీ పంటలకు తుది గడువు
- రైతులే ప్రీమియం చెల్లించాలంటున్న అధికారులు

ప్రీమియం వద్దనుకునే రైతులు లెటర్ ఇవ్వాలంటున్న బ్యాంకర్లు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వం అరటి, చీనీ ఇతర పంటలు సాగు చేసే రైతులు ఇన్సూరెన్స్‌కు సంబంధించి ప్రీమియం చెల్లించాలని చెబుతుండడంతో రైతులు సందిగ్ధంలో పడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ప్రీమియం ప్రభుత్వమే చెల్లించేది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్ వ్యవస్థీకరించబడిన వాతావరణ అధారిత పంటల బీమా పథకం ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ఉద్యానవన పంటలైన అరటి, చీనీ పంటలకు వాతావరణ ఆధారిత పథకం కింద పంటల బీమా చెల్లించాల్సి ఉంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఉల్లి పంటకు చేర్చడం జరిగింది. ఇందుకు సంబంధించి చీనీ పంటకు బీమా మొత్తం రూ 55 వేల కాగా రైతు వాటా కింద ప్రీమియం రూ 2,783, అరటి పంటకు బీమా మొత్తం రూ 60,500 కాగా రైతు వాటా కింద రూ 3,062 ఎకరానికి చెల్లించాల్సి ఉంది. ఇందుకు సంబంధించి గడువు నేటితో పూర్తి కానుంది. ఇంత పెద్ద మొత్తంలో ప్రీమియం చెల్లించడం ఇబ్బందిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకులో పంట రుణం తీసుకున్న రైతులు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. బ్యాంకులో రుణం తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్, నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్‌లో నేరుగా చెల్లించవచ్చు. అయితే గత ప్రభుత్వ హయాంలో రైతులకు సంబంధించిన ప్రీమియాన్ని చెల్లించేవి. దీంతోపాటు ప్రీమియం మొత్తం సైతం ఎక్కువగా ఉండటంతో రైతులు చెల్లించాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు. నియోజవర్గం వ్యాప్తంగా 16 వేల హెక్టార్లలో చీనీ, 12వేల హెక్టార్లలో అరటి సాగులో ఉంది. ప్రస్తుతం ఇన్సూరెన్స్‌కు సంబంధించి ప్రీమియం వద్దనుకునే రైతులు రుణం పొందిన ఆయా బ్యాంకులలో అంగీకార పత్రాన్ని ఇవ్వాలని బ్యాంకర్లు చెబుతున్నారు. అంగీకార పత్రం ఇవ్వని పక్షంలో వచ్చే ఏడాదిలో వడ్డీతోపాటు, ప్రీమియం మొత్తాన్ని సైతం చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.

ప్రీమియం చెల్లించడం భారంగా మారింది

పంటల బీమాకు సంబంధించి ప్రీమియం చెల్లింపు భారంగా మారింది. ఎకరాకు రూ.2783 చెల్లించాలంటే ప్రస్తుత పరిస్థితులలో చాలా ఇబ్బందిగా ఉంది. ఈ ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలి.

- శివనాథ్‌రెడ్డి, చీనీ రైతు, సింహాద్రిపురం.

ప్రభుత్వమే పూర్తిగా చెల్లించాలి

రైతులు సాగు చేసే ప్రతి పంటకూ ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలి. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా ప్రభుత్వమే చెల్లించింది. కావున కూటమి ప్రభుత్వం సైతం రైతులకు ఇబ్బంది లేకుండా ప్రీమియం చెల్లించాలి.

- వెన్నపూస అరవింద నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రైతు విభాగం నాయకుడు, సింహాద్రిపురం

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎపిమున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి గోపి డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 36 ప్రకారం వేతనాలు పెంచకుంటే సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. నెల రోజుల నుంచి అనేక రూపల్లో నిరసనలు, ధర్నా లు చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదని విమర్శించారు. పెరిగిన ధరలు, ఫీజుల భారం వల్ల కుటుంబ పోషణ, ఇంటి బాడుగలు కట్టు కోలేక కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఈ నెల 4 వ తేదీన విజయవాడలో జరిగిన ధర్నాలో సమ్మె ప్రకటించినా, ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చిన పట్టించుకొక పోవడం తో నిరవధిక సమ్మె కు దిగారని తెలిపారు. దీనికి ప్రభుత్వం మే కారణమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కడర్ స్ట్రెంత్ ఇవ్వాలని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అడిసినల్ వర్కర్స్‌ను ఆప్కాస్‌లోకి చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. సమ్మెలో అమినేటిస్ సెక్రెటరీల తో పని చేపించుకోవాలని చూస్తున్నారని తెలిపారు. నీళ్ల తిప్పడం వల్ల పైప్ లైన్ సమస్యలు వస్తే దాని కమిషనర్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. . కార్యక్రమంలో సహాయ కార్యదర్శిలు ఎం.ఆనంద రావు, టి.బ్రహ్మా నంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.ఎం.కేశవులు, వాటర్ నాయకులు కె.సుబ్బారాయుడు, గురువయ్య, గోవర్ధన్, చాపయ్య, జయరాం, రాంమోహన్, శ్రీకాంత్, మహేశ్వర రెడ్డి, విజయ్. ప్రసాద్, లోకేష్, జయపుత్రడు,వెంకట సుబ్బయ్య, శివ, చంద్రాయుడు, యల్లయ్య, సోమిరెడ్డి, సత్యనారాయణ, శివ, రాజా, చిన్న రెడ్డయ్య, చిన్న ఓబులయ్య, నారాయణ, సుబ్బారాయుడు, ఆంజనేయులు, శ్యాం బాబు, సందీప్ సాగర్, సుబ్బయ్య, రమణ, ప్రసన్న కుమార్, రమేష్ బాబు, గోపాల్, పాలకొండయ్య, శాంతమ్మ, పవన్, ఈశ్వరయ్య, ఈశ్వర్ రెడ్డి, కార్మికులు, సమ్మెకు మద్దతు తెలియజేసిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరుపై కర్నూలు జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టుపై 26 పరుగుల తేడాతో కర్నూలు జట్టు ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్ లో కర్నూలు జట్టు 177 పరుగులు చేసింది. రెండు వికెట్ల నష్టానికి 81 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 50.2 ఓవర్లలో 113 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని సిద్దు 24 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని వివేక్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 6 వికెట్లు తీసుకున్నాడు. యుహాస్ 4 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు 29.5 ఓవర్లలో 56 పరుగులకే అన్ని వికెట్లు కోల్పోయింది. నెల్లూరు జట్టులోని నేత్రనంద అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. సుశాంత్ 4 వికెట్లు తీసుకున్నాడు. దీంతో కర్నూలు జట్టు 121 పరుగుల విజయ లక్ష్యాన్ని నెల్లూరు జట్టు ముందు ఉంచింది. 121 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు 43.0 ఓవర్లలో 94 పరుగులకే అన్ని వికెట్లు కోల్పోయి ఓటమి చవిచూసింది. కర్నూలు గట్టులోని రుత్విక్ కళ్యాణ్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. యుహాస్ 3 వికెట్లు తీసుకున్నాడు.

కెఒఆర్ ఎం క్రికెట్ మైదానంలో కడప, చిత్తూరు జట్ల మధ్య మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగుతుంది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో కడప జట్టు 139 పరుగులు చేసింది. మూడు వికెట్ల నష్టానికి 299 పరుగుల ఓవర్ నైట్ స్కోర్ తో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు తన మొదటి ఇన్నింగ్స్ లో 71.4 ఓవర్లలో 383 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని ఎం.డి షారిక్ అక్తర్ 222 పరుగులు (డబల్ సెంచరీ) చేశాడు. కడప జట్టులోని గైబు మూడు, హితేష్ సాయి నాలుగు వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 67.0 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టానికి 193 పరీక్షలు చేసింది.

మధ్యవర్తిత్వంపై విరివిగా ప్రచారం నిర్వహించాలి

ప్రజాశక్తి - కడప : మధ్యవర్తిత్వం ప్రాముఖ్యతపై పచార మాధ్యమాల్లో విరివిగా ప్రచారం నిర్వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని అన్నారు. మధ్యవర్తిత్వంపై సోమవారం జిల్లావ్యాప్తంగా న్యాయమూర్తులకు వర్చువల్ మీటింగ్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 10 నుండి 16 వరకు ఒక వారం అవగాహన ప్రచారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా న్యాయమూర్తులకు వర్చువల్ మీటింగ్ ద్వారా దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ వారాంతపు కార్యక్రమాలలో మీటింగులు, వన్ కే వాక్ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ జీవితాలతో చెలగాటం వద్దు

ప్రజాశక్తి-కాశినాయన : ఉద్యోగ, ఉపాధ్యాయ జీవితాలతో ప్రభుత్వం చలగాటం ఆడటం సరైన పద్ధతి కాదని ఎస్‌టియు రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉద్యోగులు ఎన్నో పోరాటాల ద్వారా విరమణ అనంతరం అందజేసే పెన్షన్, గ్రాడ్యుటీ, కమ్యుటేషన్ వంటి ప్రయోజనాలను సాధించుకున్నారని చెప్పారు. నేటి పాలక ప్రభుత్వాలు వాటన్నింటినీ కాదని వర్తమాన ఉద్యోగుల సంక్షేమాన్ని మార్కెట్ ప్రయోజనాలతో కలిగిన పెన్షన్స్ స్కీంతో ముడి పెట్టడం అభ్యంతరకరమన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం వస్తూనే సిపిఎస ,జిపిఎస్ కంటే మెరుగైన పింఛన్ విధానాన్ని ఆలోచన చేస్తామని చెప్పి తరువాత విస్మరించడం సరైందని కాదని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిపిఎస్, జిపిఎస్ లాంటి మహమ్మారి పింఛనును పథకాలను రద్దుచేసి ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రభుత్వం పరమావధిగా భావించి పాత పింఛన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జడ్‌పి చైర్‌పర్సన్‌పై దాడి హేయం

ప్రజాశక్తి - కడప అర్బన్ : బిసి మహిళా జడ్‌పి చైర్‌పర్సన్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని బిసి సెల్ ఉపాధ్యక్షులు సుంకేసుల బాదుల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనేక అబద్ధపు హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. బిసి ఓట్లతో అందలం ఎక్కి, బిసిల పార్టీ అని చెప్పి ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో బిసిలకు 50 ఏళ్లకే పింఛన్లు, రక్షణ చట్టం, పెళ్లి కానుక కింద రూ. 1 లక్ష సాయం, నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇలా అనేక అబద్ధపు హామీలు ఇచ్చారని పేర్కొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితానే లక్ష్యం

ప్రజాశక్తి - చెన్నూరు : తప్పులు లేని ఓటర్ల జాబితానే లక్ష్యమని తహశీల్దార్ సరస్వతి పేర్కొన్నారు. సోమవారం మండల సభ భవనం సమావేశంలో మూడు రోజుల బిఎల్‌ఒల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బిఎల్‌ఒల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి బిఎల్‌ఒ పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని అన్నారు. బిఎల్‌ఒ ట్రైనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా నుంచి నమోదు, తొలగించడం వాటిపై పత్రాలు క్షుణ్ణంగా వివరించారు. ఫారం- 6, ఫారం7, ఫారం 8, వాటిని ఎలా పూరించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణ, శివకుమార్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

16న ఫుట్‌బాల్ ఎంపికలు

ప్రజాశక్తి- కడప అర్బన్

కడప జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మెన్ జిల్లా ఎంపికలు ఈనెల 16న కడప ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఫుట్ బాల్ సోసియేషన్ అధ్యక్షులు, ఆంధ్రప్ర దేశ్ ఫుట్బాల్ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి డేనియల్ ప్రదీప్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్‌తో పాటు 3 ఫొటోలను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.

ఎపి పంచాయతీ రాజ్ కడప జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కడప : ఎపి పంచాయతీ రాజ్ రూరల్ శాఖా, ఇంజనీరింగ్ శాఖలు విశ్రాంతి ఉద్యోగుల సర్వ సభ్య సమావేశం సోమవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు యం వి. రంగాచార్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో కడప జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎ. ముకుంద రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి. కేశవులు, ప్రధాన కార్యదర్శిగా వి.వి. రమణ, కోశాధికారిగా సి. కృష్ణారెడ్డి, అడ్వైజర్‌గా డాక్టర్ సి. వెంకటేష్, కన్వీనర్‌గా కె. చంద్రశేఖర్ రెడ్డి, యం వి. నర్సింహులు, మహిళా కోఆర్డినేటర్ గా సి. నిర్మల దేవి,యన్. ఎ. తయారమ్మ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రిటైర్ అయిన వారికి లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని తీర్మాణం చేశారు.

ప్రయివేట్ ల్యాబ్‌లు, ఆస్పత్రులపై చర్యలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలోని ప్రయివేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, క్లినిక్‌లు నిర్వహించే యాజమాన్యం వారు ధరల పట్టికను తెలుగులో, ఇంగ్లీషులో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షలు, వైద్య సేవలకు సంబంధించిన ఫీజుల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియచేసి, రోగులు కట్టిన డబ్బులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. రోగులకు సంబంధించిన రికార్డులను నిర్వహించాలని పేర్కొన్నారు. ధరల పట్టికలో చూపించిన దాని కంటే ఎక్కువ రుసుం కట్టించుకున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు ఉంటాయని తెలిపారు.

మాట్లాడుతున్న గండి దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ

త్వరితగతిన పనులు పూర్తి చేస్తాం

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి శ్రీగండి వీరాంజనేయ స్వామి మూలవిరాట్ దర్శన భాగ్యం భక్తులకు కలిగిస్తామని ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ పేర్కొన్నారు. ఆ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ముఖ్యమంత్రి జగన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎండోమెంట్ కమిషనర్‌కు విన్నవించామన్నారు. ఆలయ అభివృద్ధి పనులపై ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదన్నారు. 1900వ సంవత్సరం నుంచి నేటి వరకూ తమ కుటుంబం గండి ఆలయ పరిరక్షకులుగా ఉందని, ఆలయ చైర్మన్లుగా కొనసాగారని కృష్ణతేజ తెలిపారు. కార్యక్రమంలో మాజీ గండి దేవస్థానం నెంబర్ బ్రహ్మానందరెడ్డి, పాలక మండల సభ్యులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ కోరారు. సోమవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో పలువురు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేకల బాబు, గోసుల క్రిష్ణారెడ్డి, టిడిపి యువ నాయకులు గుత్తి వీరనారాయణ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

భద్రకాళి సమేత శ్రీవీరభద్ర స్వామి అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుండి రూ.25వేలు విరాళం అందిందని ఇఒ శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి వాస్తవ్యులు చేతన్ కృష్ణారెడ్డి రూ.10వేలు, మహబూబ్ నగర్ వాస్తవ్యులు ఎం.వీరభద్రుడు రూ.1,0016లు, ఇతర భక్తాదుల ద్వారా రూ.5వేలు వచ్చాయని తెలిపారు.

లారెన్స్ వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ

ప్రజాశక్తి - ఖాజీపేట

ములపాక గ్రామ సమీపంలో ఉన్న లారెన్స్ వృద్ధాశ్రమంలో సోమవారం అన్న ప్రసాద వితరణ చేశారు. మైదుకూరు పట్టణానికి చెందిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మిద్దె నరేంద్ర కుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి అన్న దానం చేశారు. వృద్ధులకు రుచికరమైన భోజనంతోపాటు పలు రకాల పండ్లను అందజేశారు. అనంతరం నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలు, అభాగ్యులకు సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

'పిఎం సూర్య ఘర్'ను సద్వినియోగం చేసుకోండి

- రాయితీపై సోలార్ పలకలు ఏర్పాటు : ఎఇ జి.శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

పిఎం సూర్య ఘర్ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాయితీపై సోలార్ పలకలు అందిస్తుందని ముద్దనూరు ఎపి ఎస్పీడిసిఎల్ ఎఇ జి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గృహ వినియోగదారులకు విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం సూర్యఘర్ పథకం అమలు చేస్తోందన్నారు. ఇంటిపైన సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునేందుకు ఒక కిలోవాట్‌కి రూ.30వేలు, 2కిలో వాట్లకు రూ.60వేలు, 3కిలో వాట్లకు రూ.78వేలు రాయితీ ఇస్తుందన్నారు. 3కిలో వాట్లకు దాదాపు రూ.2లక్షలు అవుతుందన్నారు. సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు ద్వారా రూ.2లక్షలు రుణ సదుపాయం కల్పిస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని ఇళ్ల వినియోగదారులకు ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సూర్య ఘర్ పథకానికి ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు విద్యుత్ అధికారులను సంప్రదించాలని శ్రీనివాసులురెడ్డి సూచించారు.

పంటల బీమాకు నేడు చివరిరోజు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వరి పంట సాగు చేసిన రైతులు బీమా చేసుకోవాలని గూడెం చెరువు ఎఎఒ సుధీర్‌కుమార్ సూచించారు. గూడెంచెరువు రైతు సేవా కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వరి సాగు చేసిన రైతు ఎకరాకు రూ.84 కడితే రూ.42,000 బీమా వర్తిస్తుందన్నారు. బీమా మంగళవారంలోపు చేయించుకోవాలన్నారు. కందికి రూ.36, జొన్నకు రూ.38, మినుముకు రూ.38, పసుపునకు రూ.180, ఉల్లికి రూ.90 చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. 1బి, ఆధార్, అడంగల్, పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్ నకలు తీసుకురావాలన్నారు. అనంతరం ఇక్కడ పనిచేస్తున్న ఎఎఒ శివశంకర్ బదిలీపై వెళుతూ ఇన్నాళ్లు తనకు సహకరించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి - తొండూరు

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఖాజామొహిద్దీన్ ఆదేశించారు. తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్య సేవలు, సిబ్బంది హాజరు, రికార్డులు, నివేదికలు పరిశీలించారు. సమయానికి అన్ని రకాల వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో ఆసుపత్రి సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. వైద్య సిబ్బంది క్రమశిక్షణ పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అరివుల్లా, డాక్టర్ రేష్మా, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్‌వైజర్ శేఖర్ పాల్గొన్నారు.


విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని, లేకపోతే మరో బషీర్‌బాగ్ తరహా పోరాటం తప్పదని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివనారాయణ హెచ్చరించారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మైలవరంలో ఆ మండల నాయకులు కొండయ్య అధ్యక్షతన స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం విద్యుత్‌శాఖ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని ఇచ్చిన హామీ అమలుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండయ్య, లక్ష్మీనారాయణ, శేషయ్య, గొరిగి కృష్ణ, నారాయణ, దాసు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై చంద్రబాబు ద్వంద్వ వైఖరి

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటించడం, రెండు నాల్కల ధోరణి ప్రదర్శించడం శోచనీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను జగన్ ప్రభుత్వం బిగిస్తే అడ్డుకోవాలని, ఒక వేళ బలవంతంగా బిగిస్తే పగుల గొట్టండని టిడిపి, జనసేన నాయకులు ప్రజలకు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబు ప్రభుత్వమే స్మార్ట్ మీటర్లు బిగించడం గర్హనీయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వానికి ఇది మాట తప్పడం, మడమ తిప్పడం అవుతుందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే విద్యుత్ ఛార్జీలు 10 నుంచి 15 శాతం పెరుగుతాయని వివరించారు. మొబైల్ ఫోన్లకు ముందుగా చెల్లించినట్లే స్మార్ట్ మీటర్లకు కూడా ముందుగానే విద్యుత్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. ఆటోమాటిక్ బిల్లింగ్ వస్తుంది.. ప్రస్తుతం మీటర్ రికార్డింగ్ చేస్తున్న వారి ఉద్యోగాలు ఊడతాయన్నారు. సింగిల్ ఫేజ్ మీటర్ ఖరీదు రూ.9వేలు, త్రిఫేజ్ మీటర్ ఖరీదు రూ.18 వేలు అన్నారు. పెంచిన రసాయన ఎరువుల ధరలు ఉపసంహరించుకోవాలని, యూరియా కొరత లేకుండా చూడాలని చెప్పారు.

ఫారెస్ట్ అధికారుల దాడిలో నిందితుడికి గాయాలు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మండలం జివి సత్రం ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్ పరిధిలో పాత కేసులో ఉన్న నిందితుడు నాగేంద్ర కారులో వెళుతుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. ఫారెస్ట్ అధికారులను చూసి భయాందోళనకు గురైన నాగేంద్ర పరుగులు తీయ డంతో సిబ్బంది రాళ్లతో దాడి చేసి, అందరూ మీద పడడంతో కాలు విరిగినట్లు సమాచారం. రెండు, మూడు ఫారెస్ట్ కేసుల్లో నాగేంద్ర నిందితులుగా ఉన్నాడు. గాయపడిన నాగేంద్రను ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి ఫారెస్ట్ వాహనంలో అధికారులు తరలించారు. మీడియాకు ఏ సమాచారం ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామంటూ బాధితుడు నాగేంద్రను ఫారెస్ట్ అధికారులు హెచ్చరించినట్లు సమాచారం. అవుట్ పోస్ట్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఫారెస్ట్ కారు డ్రైవర్ రవి రాళ్లతో దాడి చేశాడని ఉంది. అయితే ఫారెస్ట్ అధికారుల వాదన మరోలా ఉంది. నాగేంద్రపై ఇప్పటికే ఫారెస్ట్‌కు సంబంధించిన మూడు కేసులు ఉన్నా యని, కారులో వెళుతుండగా అనుమానం వచ్చి కారు ఆపామని, అయితే కారులో ఎలాంటి వస్తువులు దొరకలేదన్నారు. నాగేంద్ర ఫారెస్ట్ అధికారులను చూసి పొలాల్లో పరిగెత్తడంతో కింద పడి కాలు విరిగినట్లు చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నాగేంద్రను ఆస్పత్రికి తరలిస్తున్న ఫారెస్ట్ సిబ్బంది

బాబు హామీలను అమలు చేయించాల్సిన బాధ్యత మనదే : ఎమ్మెల్సీ పిఆర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

చంద్రబాబు మేనిఫెస్టోను అమలు చేయించాల్సిన బాధ్యతను మనమే తీసుకోవాలని, అందుకు ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సోమవారం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంపై పెద్దముడియం మండల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార వ్యామోహంతో సూపర్‌సిక్స్‌తోపాటు 143 హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటి అమలులో నిర్లిప్తత కనబడుతోందన్నారు. కరోనా సమయంలో నవరత్నాల ద్వారా ప్రతి హామీని అమలు చేసిన ఘనత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి కావడానికి, దోచు కోవడానికి నియోజకవర్గం నెంబర్‌వన్ అయిందని చెప్పు కుంటున్నారని విమర్శించారు. తల్లికి వందనం కోసం రూ.13వేల కోట్లు కావాల్సి ఉంటే.. కేవలం రూ.8వేల కోట్లు మాత్రమే పంపిణీ చేసి తల్లికి వందనం ఇచ్చామంటే ఎలా అని ప్రశ్నించారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఇంతవరకు మోక్షమే లేదన్నారు. ఆడబిడ్డ పథకం ప్రభుత్వం వలన సాధ్యం కాదని పి4 పథకాన్ని ప్రారంభించారన్నారు. ప్రయివేట్ వ్యక్తులు సహకరించే గుణం నేటి సమాజంలో ఎక్కడ ఉందన్నారు. పెద్దముడియం వైసిపి మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు రమణారెడ్డి, నాయకులు పోన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, నారాయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసంతో సాగుతున్న కూటమి పాలన

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

సుపరిపాలన అంటే పరిపాలన బాగుండాలని, చెప్పినవి నెరవేర్చాలని, టిడిపి పాలన మాత్రం అంతా మోసంతో సాగుతోందని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి విమర్శించారు. మైదుకూరు వైసిపి కార్యాలయంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన అంటూ ఇంటింటికి తిరుగుతున్న టిడిపి వారి హామీలను ఎండగడుతూ తాము కూడా ప్రతి ఇల్లు తిరిగి టిడిపి మోసాలను ప్రజలకు చేరవేస్తామన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఎంతమందికి ఎంత లబ్ధి చేకూరింది తాము ఫ్లెక్సీలు వేశామని గుర్తు చేశారు. గంజికుంట పంచాయతీకి రూ.20 కోట్ల సంక్షేమ పథకాలు అందించామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోలేని అభివృద్ధి వైసిపి పాలనలో ఆంధ్రలో జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. దాన్ని అణగదొక్కాలని పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపిని ప్రజలు తిరిగి ఆదరిస్తారన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు సుబ్బారెడ్డి, నాగేంద్రప్రసాద్, శివరాం, షరీఫ్, సుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

పులివెందుల రూరల్ సిఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు జోగిరెడ్డి, టిడిపి నాయకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి అందజేశారు. పులివెందుల నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.32,73,335 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో లింగాల మండలం నాయకులు గడ్డం అమర్ ఉన్నారు

అన్యాక్రాంతం కాకుండా చూడాలి

ప్రజాశక్తి-చాపాడు : గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన భూములు, ఇళ్ల స్థలాలు నేడు అన్యాక్రాంతమవుతున్నాయని, అలా కాకుండా చూడాలని మైదుకూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి చాపాటి రామ సుధాకర్ రెడ్డి కోరారు. ఆ మేరకు సోమవారం తహశీల్దార్ రమాకుమారికి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలుకుబడి ఉన్న వ్యక్తులు, రియల్టర్స్ తమకు అనుకూలంగా రికార్డులు సృష్టించి దళితులకు కేటాయించిన భూములు ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

లైసెన్స్, సైలెన్సర్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి - ముద్దనూరు

బైక్ రేసింగులు, సైలెన్సర్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని జమ్మలమడుగు డిఎస్‌పి వెంకటేశ్వరరావ్ సూచించారు. పులివెందుల రహదారిలో సోమవారం డిఎస్‌పి ఆధ్వర్యంలో సిఐ దస్తగిరి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసు నమోదు చేసి బైకులు సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు టిడిపితోనే సాధ్యం

సింహాద్రిపురం : సంక్షేమ పథకాల అమలు టిడిపితోనే సాధ్యమని పులివెందుల నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని బీడీ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులకు స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పుప్పాల శ్రీధర్‌రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె : వేంపల్లె రాజారెడ్డి నగర్ ఫీడర్‌లోని 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేసున్నందున మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్తు జెఇ శివదినేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాయచోటి బైపాస్, శివుని మాన్యం, ఐటిఐ ఏరియా, గంటన్న బట్టీలు, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎన్ కాలనీ, లైన్స్ నగర్, ఫైర్‌స్టేషన్, ఎస్ఎన్ఆర్ కల్యాణమండపం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం12.30 గంటల వరకు నిలిపేస్తున్నామన్నారు.

కెసి కెనాల్‌కు నీరు విడుదల

ప్రజాశక్తి - చాపాడు/దువ్వూరు

రాజోలి ఆనకట్ట నుండి సోమవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కెసి కెనాల్‌కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. 15ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జులై రెండవ వారంలోనే కెసి కాలువకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ డి.గురివిరెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎంపిపి సంద్యాల రాఘవరెడ్డి, ధనపాల జగన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎపి రవీంద్ర, నాయబ్ రసూల్, టిడిపి చాపాడు మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, వెంకట రమణా రెడ్డి, దాసరి బాబు, మేకల బాబు, వైవి సుబ్బారెడ్డి, నాయకులు, కెసి కెనాల్ డిఇ పుల్లయ్య, ఎఇ గురుమోహన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, అధికారులు

అడవి కుక్కల దాడిలో పది గొర్రెలు మృతి

ప్రజాశక్తి - తొండూరు

మండలంలోని గంగాదేవిపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన అడవి కుక్కల దాడిలో పశువుల కాపరి చిట్టిబోయిన ఓబులేసుకు చెందిన పది గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనతో తనకు దాదాపు రూ.1,10,000 ఆర్థికంగా నష్టపోయామని ఓబులేసు విలపించాడు. ఆకస్మికంగా జరిగిన ఈ దాడిలో మిగిలిన పశువులు భయంతో పారిపోయినట్లు సమాచారం. స్థానికులు స్పందిస్తూ సంబంధిత అధికారులు ఓబులేసును ఆదుకోవాలని కోరుతున్నారు.

అదుపుతప్పిన బొలెరో..

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పైడిపాలెం సమీపంలో బొలెరో వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం కొండాపురం మండలం దత్తాపురం నుంచి చీని కాయలు కోయడానికి కూలీలు అందులో బయలుదేరారు. పైడిపాలెం సమీపంలో రాగానే ఏపీ 39 వైడి 6700 బొలెరో వాహనం అదుపుతప్పి కింద పడింది. ఈ వాహనంలో 6 మంది కూలీలున్నారు. వీరిలో శివమ్మ, ఈశ్వరమ్మ అనే మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని అంబులెన్స్‌లో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మహారాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No. 7/2024
O.S.No. 122/2014

బత్తల రాజు తండ్రి మద్దిలేటి, వయసు 43 సంవత్సరాలు, హిందూ, టీచర్, నివాసం. కొండాపురం టౌను మరియు మండలం, కడప జిల్లా.

...పిటిషనర్/డి. హెచ్.ఆర్

Vs

Gajjala Rama Krishnaiah, died his Legal heirs,
1. గజ్జల పద్మావతి దేవి భర్త గజ్జల రామకృష్ణయ్య, వయస్సు 54 సంవత్సరాలు.
2. గజ్జల శ్వేత తండ్రి గజ్జల రామకృష్ణయ్య, వయసు 32 సంవత్సరాలు.
3. గజ్జల భానుప్రియ తండ్రి గజ్జల రామకృష్ణయ్య, వయసు 29 సంవత్సరాలు.
4. గజ్జల హరిప్రియ తండ్రి గజ్జల రామకృష్ణయ్య, వయసు 26 సంవత్సరాలు.
5. గజ్జల కీర్తి తండ్రి గజ్జల రామకృష్ణయ్య, వయసు 24 సంవత్సరాలు.
నివాసం కన్నెలూరు గ్రామం, జమ్మలమడుగు మండలం, కడప జిల్లా.

నోటీసు

పై నంబర్లో పిటిషనర్ డిక్రీ పొంది ఉన్నారు. మీ పైన సదరు డిక్రీ ని అమలు చేయ కోరుచూ పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. అట్టి పిటిషన్ పై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 25.07.2025న ఉదయం 10.30లకు మీరు గానీ, మీ వకీల్ ద్వారా గానీ తెలుపుకొనవచ్చును. లేనంతట మీపై పరోక్షంగా విచారించి తీర్మానం చేయబడును.

వాయిదా తేదీ : 25.07.2025

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

వై సూర్య పెద్దిరాజు
అడ్వకేటు,
జమ్మలమడుగు.

మహారాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No. 63/2024
O.S.No. 12/2022

రాచమల్లు శివరామిరెడ్డి. తండ్రి చిన్నారెడ్డి వయస్సు 44 సంవత్సరాలు. నార్జంపల్లి గ్రామం, మైలవరం మండలం. ప్రస్తుతం నివాసం డోర్.నెం.26/2-53, కన్నెలూరు గ్రామం, జమ్మలమడుగు మండలం, కడప జిల్లా.

...పిటిషనర్/డి. హెచ్.ఆర్.

వర్సెస్

షేక్ గౌస్ ఫీరన్, తండ్రి షేక్ మహబూబ్ భాషా, వయస్సు 47 సంవత్సరాలు, నివాసం డోర్ నెం. 10/ 436, మోరగుడి గ్రామం, జమ్మలమడుగు మండలం, కడప జిల్లా.

...రెస్పాండెంట్/జేడీఆర్.

నోటీసు

పై నెంబర్‌లో పిటిషనర్‌కు నీవు డిక్రీ భాకీ చెల్లించనందున పిటిషనర్ దావా నీ ఆస్తిని జప్తి కోరుతూ పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు ఈ విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నాయెడల 21.07.2025న పైకోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకొనవచ్చును. లేనంతట మీకు పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదా తేదీ: 21.07.2025

//బై ది ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

కె. జీవన ప్రవంతి,
అడ్వకేటు, జమ్మలమడుగు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA

O.S. No. 111/2024

Andhra Pragathi Grameena Bank, Represented by it's Branch Manager, Jayanagar Colony Branch, (Formerly known as Rayalaseema Grameena Bank).

...Plaintiff

Vs

P. Vijaya Kumari, W/o. S. Jeyya Babu, D.No. 8/579-1C, Prakash Nagar, Kadapa City, Y.S.R. District.

...Defendant No. 2

ప్రతివాది పరము కోర్టు నోటీసు

పైన తెలిపిన దావాలో వాది తనకు ప్రతివాది నుండి రావలసిన దావా మొత్తము గురించి ప్రతివాది పైన దాఖలు చేసిన పై దావాలో ప్రతివాదికి ఇంతవరకు కోర్టు సమన్లు ముట్టనందున రాజశ్రీ కోర్టువారు ప్రతివాది మహారాజశ్రీ కోర్టులో హాజరు గురించి దినపత్రికలో ప్రచురించవలెనని ఉత్తర్వులు పాలించియున్నారు. కావున పై దావాలో ప్రతివాది ఆగష్టు నెల 22వ తేదీ 2025న ఉదయము 10.30 గం.లకు వ్యక్తిగతంగా గాని, వకీలు ద్వారా గాని మహారాజశ్రీ కోర్టులో హాజరై వాది తనపైన వేసిన దావా గురించి ఏమైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకొనవచ్చును. లేనంతట ప్రతివాదిపై పరోక్షంగా కోర్టు వారు దావా తీర్మానం చేయుదురు.

కడప, తేది : 14.07.2025

//కోర్టు ఉత్తర్వు ప్రకారం ప్రచురించడమైనది//

MOHAMMED ALI KHAN, B.A., L.L.B.,
వాది పరం న్యాయవాది,
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకి, జయనగర్ కాలనీ బ్రాంచి, కడప. సెల్ : 9848855036.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.No.26/2025

Mucharla Sudhakar, S/o M.Pitchaiah, aged about 43 years, Hindu, R.at D.no.12/98, Srinivasa Complex, Beside Venkateswara Swamy Temple, Porumamilla, Kadapa, A.P.

...Petitioner

Vs

1. Kanchu Dasthagiri, S/o K.Moulali, aged 40 years, R/o D.No.3/359, KrishnapuramVillage, Tadigotla Panchayat, C.K.Dinne Mandal, YSR District, Cell No.7981676675.
2. Shaik Basha S/o Khadervalli, aged 40 years, R/o D.No.93/139-238, Indira Nagar, Kadapa City, YSR District, Cell No.9701100504.
3. Pagadala Sulthan Basha S/o Pedda Obulesu, aged 40 years, R/o D.No.4/787, Mittameedapalli Village, Pendlimarry Mandal, YSR District, Cell No.9704210585.
4. Gangishetty Phanindra Kumar S/o Subba Rao, aged about 45 years, R/o. Gandhi Bomma Centre, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9701931892
5. GadhamShetty Ashok Kumar S/o Krishnaiah aged about 47 years, R/o. Khajipeta Town & Mandal, YSR District, Cell No.9440354950.
6. Viswanadham Guru Swamy S/o Subbaraydu, aged about 50 years, R/o. Tekuripeta Village, Porumamilla Mandal, YSR District, Cell No.8297259513.
7. Gangishetty Subba Rao S/o Fathers name not known, aged about 65 years, R/o. Gandhi Bomma Centre, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9490653151.
8. Sagala Srenivasulu S/o S.Bala Subbaiah, aged about 35 years, R/o. Boppapuram Village, Porumamilla Mandal, YSR District, Cell No.9491946356.
9. Guduguntla Babu Rao S/o Venkata Subbaiah, aged about 55 years, R/o. Vasavi Nagar, Porumamilla Mandal, YSR District, Cell No.96766 18983.
10. Pesala Subramanyam S/o P.Thirupalaiah, aged about 65 years, R/o. Sreenivasa Complex, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9703357135.
11. Palukuri Venkata Subba Rao S/o Palukuri Bude, aged about 70 years, R/o. GajulapalleVeedhi, Porumamilla Town & Mandal, YSR District, Cell: No.9490869938.
12. Motapothula Srinivasa Rao S/o Krishnaiah, aged about 55 years, R/o. under Kotak Mahindra Bank, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9494032937.
13. PalukuriGuravaiah S/o P.Guravaiah, aged about 70 years, R/o. Ammavarishala Street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441326646.
14. Adapa Madhu S/o fathers name not known, aged about 50 years, R/o. New gold Shop, besides Manikanta Silks, Main road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440274120.
15. Mucherla Chenna Keshavaiah S/o Ramaiah, aged about 75 years, R/o. Govindayapalli Village, B.Kodur Mandal, YSR District, Cell No.9441459169.
16. Vitta Subramanyam S/o fathers name not known, aged not known, R/o. Govindayapalli Village, B.Kodur Mandal, YSR District, Cell No.9441459169.
17. Maddu Narayana Naidu S/o Kodandam, aged 55 years, Old Post office Street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9490281466.
18. Kothuru Madhu S/o fathers name not known, aged 53 years, Ammavarishala Street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440915166.
19. KopparapuSrenivasulu S/o Kondaiah, aged 70 years, Govinda Reddy Nagar, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441537814.
20. Bayana Nagendra Reddy S/o fathers name not known, aged 70 years, Opp to Pothireddy Nagarjuna Reddy House, Porumamilla Town & Mandal, YSR District, Cell No.7981979062.
21. Pesala Venkata Subbaiah S/o fathers name not known, aged 70 years, Near Venkateswara School, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9490780960.
22. Yadala Surendra S/o Venkata Subbaiah, aged 52 years, Opptto Main Temple, B.Matam Village &Mandal, YSR District, Cell No.9441549139.
23. Gadhamshetty Surendra S/o fathers name not known, aged 40 years, Tekuripeta Village, Porumamilla Mandal, YSR District, Cell No.9642166380.
24. Ayyapu Subramanyam S/o Sathya Narayana, aged 40 years, Bhavani Garments, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9441895231.
25. Palukuri Sudhakar S/o Venkata Subbaiah known, aged 55 years, Gandhi Bomma Centre, Cell Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441822670.
26. Kanamarlaputi Sathish S/o Lakshmi Narayana, aged 35 years, Sweet Stall, Gandhi Bomma Centre, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9492286022.
27. Hari Madhavi C/o K.Sathish, aged 30 years, Gandhi Bomma Centre, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9492286022.
28. Gangishetty Venkata Subbaiah S/o Bala Subbaiah, aged 65 years, Near Ammavarishala, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9491112801.
29. Nagireddy Hari Madhavi W/o Prathap Reddy, aged 30 years, R/o. Reddivaripalle Village, B.Kodur Mandal, YSR District, Cell No.9441922048.
30. SunkuRamanaiah S/o Bandenna, aged 45 years, R/o. Besides Busi Hotel, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9705920605.
31. Palukuri Venkata Subba Rao S/o Guravaiah, aged 65 years, R/o Vasavi Nagar, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440124981.
32. MucherlaVenkateswarlu S/o Ramanaiah, aged 45 years, R/o Govindayapalli Village & Post, B.Kodur Mandal, YSR District, Cell No.9440660076.
33. Kopparapu Thirupalaiah S/o Kondaiah, aged 75 years, R/o Opposite RTC Bustand, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9848599533.
34. Kopparapu Guru Prasad S/o Thirupalaiah,C/o K.V.Kondaiah aged 40 years, R/o Opposite RTC Bustand, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9848599533.
35. Gubba Subba Rao S/o fathers name not known, working as teacher, aged 58years, R/o Sreenivasa Nagar, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441615645.
36. Puvvada Manohar S/o Subbaramanyam, aged 50 years, R/o Srilakshmi Electrical Shop, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440949363.
37. Viswanadhulu Janardhan S/o fathers name not known, working as teacher, aged 60 years, R/o Sreenivasa Nagar, Porumamilla Town & Mandal, YSR District, Cell No.8247811858.
38. Kolli Suresh Babu S/o fathers name not known, aged 55 years, R/o Sreenivasa Complex, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440656088.
39. Guduguntla Prabhakar S/o Ramanaiah, aged 65 years, R/o under Kotak Mahindra Bank, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441935347.
40. Menta Subba Rao S/o fathers name not known, aged 55 years, R/o Kirana Stores, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441007545.
41. SunkuVenkateswarlu S/o fathers name not known, aged 40 years, R/o Kathi Hotel, Ammavarishala Street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441352015.
42. Viswanadhula Prasad S/o fathers name not known, aged 50 years, R/o iron Shop, Near Porumamilla Police Station, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440821460.
43. Thulasi Raghuramaiah S/o Ramaiah, aged 60 years, R/o Near SHubhamasthu Shopping Mall, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9908842003.
44. Madala Suresh S/o Subba Rao, aged 40 years, R/o Sreenivasa Complex, besides Venkateswar Swamy Temple, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9490551400.
45. Thummalapenta Siva Kumar S/o Venkata Ramaiah, aged 40 years, R/o Kalasapadu Village &Mandal, YSR District, Cell No.9441717270.
46. Palukuri Murali Krishna S/o Guravaiah, aged 60 years, R/o Opposite to Kotak Mahindra Bank, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440993629.
47. Palukuri Narayana S/o Guravaiah, aged 65 years, R/o Ammavarishala Street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440159098.
48. Yeruva Sreenivasulu S/o Subbaiah, aged 57 years, R/o GandlaVeedhi, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440746810.
49. Thummalapenta Savithri W/o Subba Rao, aged 40 years, R/o Kalasapadu Village & Mandal, YSR District, Cell No.9989751908.
50. Kopparapu Subba Rathnam S/o fathers name not known, aged 60years, Sweet Bandi, R/o Near Racherla Gate, Giddaluru Mandal, Prakasham District, Cell No.9553959144.
51. Kanamarlaputi Narasimha Rao S/o Bala Subbaiah, C/o LIC Sathyana Narayana, aged 45 years, Flat No. 208, Vijayadurga Residency, Mallikarjuna Reddy, Opposite Vijayadurga Temple, Near Built Up, Kadapa.Cell.No.8519916662.
52. Kanamarlaputi Rama Rao S/o Bala Subbaiah, C/o LIC Sathyana Narayana, aged 40years, R/o Opposite Government Hospital, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No. 8519916662.
53. Pedda Maabu Basha S/o Maabu, aged 55 years, R/o Running Seeds Shop, near RTC Bustand, Porumamilla Town & Mandal, YSR District, Cell No.7893747959.
54. Siddu Poli Reddy S/o fathers name not known, aged 65 years, R/o Near Anthony School, School, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9885976159.
55. Sagala SubramanyamS/o Bala Subbaiah, aged 58 years, R/o 2nd floor, Guduguntla Apartments, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9494079486.
56. Guduguntla Subramanyam S/o Lakshumaiah, aged 54 years, Salt Business, R/o Gandhi Bommacentre, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441636056.
57. Thulasi Ravi Kumar S/o Venkata Subbaiah, aged 40 years, R/o Sai thulasi Cloth Show Room, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441110143.
58. Murukuti Rama Chandra Reddy S/o Subba Reddy, aged 57 years, R/o Srenivasa Nagar, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9490777231.
59. Chatakondu Nagaraju S/o Subramanyam, aged 50 years, R/o Besides Bhavitha Teal Stall, Main Road, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440970196.
60. Mitta Sudhakar S/o Venkata Subbaiah, aged 58 years, R/o Ammavarishala Street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9059540762.
61. Palukuri Kumar S/o Guravaiah, aged 45 years, R/o Ammavarishala Street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440766041.
62. Konda Krishna Reddy S/o fathers name not known, aged 45 years, R/o Perammagaripalli Village, Govindayapali Post, B.Kodur Mandal, YSR District, Cell No.9490253368.
63. MaligandlaPolamma W/o Late Maligandla Rama Subbaiah aged 50 years, R/o Srenivasa Nagar, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9490634049.
64. Chapparapu Veera Narayana S/o Rosaiah, aged 65 years, R/o Srenivasa Nagar, Porumamilla Town & Mandal, YSR District, Cell No.8309367928.
65. Ganganapalli Venkata Subbaiah S/o fathers name not known, aged 50 years, Oil Rotery, R/o Chennur Village & Mandal, YSR District, Cell No.9603440147.
66. Meda Sreramulu S/o Subbaiah, aged 65 years, R/o Opposite Venkateswara Swamy Temple, Temple, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9440597018.
67. Chatakondu Sathya Narayana S/o Sathya Narayana, aged 65 years, R/o Old Post office street, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441521894.
68.H.K Nagaraju S/o fathers name known, aged 40 years, LIC Agent, R/o Masters Studio, Opposite Ramachandra Recreation Club, Porumamilla Town & Mandal, YSR District, Cell No.9441086056.
69. Thimmareddy Keshava Reddy S/o Adi Narayana Reddy, aged 40 years, R/o Danthelapalli Village, B.Kodur Mandal, YSR District, Cell No.7989687098. 70. Viswanadhula Prasad S/o fathers name not known, aged 50 years, Ammavarishala President, Running Iron Shop, Near Polie Station, Ammavarishala, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9440821460.
71. Mucherla Subramanyam S/o Paradesi, aged 57 years, R/o OPP SLV Super Market, Main Road, Porumamilla Town &Mandal, YSR District, Cell No 9494030375.
72. Chandra Sekhar S/o fathers name not known, aged 65 years, Retired Teacher, R/o Thambabhai Street, Near Shivalayam, Porumamilla Town &Mandal, YSR District, Cell No.8309408906.
73. Thulasi Sudhakar S/o Seshaiah, aged 50 years, R/o Sai Madhavi Cloth Show Room, Main Road, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9885115554.
74. Ramayanapu Prasad S/o Ramaiah, B/o Rama Chandra Rao, aged 55 years, R/o Ambedkar Circle, Main Road, Porumamilla Town &Mandal, YSR District, Cell No.8093546327.
75. Dharisa Venkata Subbaiah S/o Subba Rao, aged 60 years, R/o Sreeram Nagar, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9346304053.
76. Sivapuram Narayana S/o fathers name not known, aged 60 years, Retired Kotak Mahindra Bank Employee, R/o Oruganti Bazar, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9490029566.
77. Vadakattu Muni Rathnam S/o fathers name not known, aged 45 years, R/o V M Super Market, Main Road, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9441156698.
78. Samudrala Anjaneyulu S/o fathers name not known, C/o K.Rama Subba Rao, aged 65 years, R/o Veerabrahmendra Nagar, Opposite Sreenivasa Nagar, Porumamilla Town &Mandal, YSR District, Cell No.8309541447.
79. Jonalagadda Lakshumaiah, S/o fathers name not known, aged 70 years, Retired Teacher, R/o Near Shubamasthu Shopping Mall, Main Road, Porumamilla Town &Mandal, YSR District, Cell No.9494685388.
80. Siddamoorthi Rama Mohan Reddy S/o Jaya Rami Reddy, aged 40 years, R/o Sirigiripalle Village, Govindayapalli Post, B.Kodur Mandal, YSR District, Cell No.8008018630.
81. Sadhu Sathya Narayana, S/o Venkata Narayana, aged 53 years, R/o Near R & B Bungalow, Porumamilla Town & Mandal, YSR District, Cell No.8247520232.

...Respondents

నోటీసు

పై పిటీషనరుని ఇన్సాల్వెన్సీగా డిక్లేర్ చెయ్యమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున ఇందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల 21.07.2025వ తేదీన ఉదయం 10.30 ని.లకు పై కోర్టులో ఖుద్దున గానీ, వకీలు వారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

ఎం. నాగి రెడ్డి
పిటిషనరు తరపున న్యాయవాది